19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 11 జులై 2025 పేజీలు : 8

## టి కొట్టులో సామాన్యుడిలా మంత్రి అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 10:** రాష్ట్ర మంత్రి హోదా అంటే సెక్యూరిటీ, పెద్దకాన్వాయ్, హంగులు, అర్భాటంతో మంత్రిని కలవాలంటే ఎన్నో ఇబ్బందు లు, కాని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాత్రం ఎప్పటిలాగే సామాన్యు డిలా రోడ్డుపై ఓ టీ కొట్టు వద్ద ఆగి టీ తాగుతూ గ్రామ సమస్యలపై ఆరా తీసిన సంఘటన గురువా రం వెల్గటూర్ లో చేటుచేసింది. ధర్మపురి నియోజక వర్గ క్యాంప్ కార్యాలయం నుండి బయలు దేరిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారి టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ హైదరాబాద్ వెళుతూ మండల కేంద్రం వెల్గటూర్ లోని రోడ్డు ప్రక్కనే ఉన్నబండమీది లచ్చయ్య టీ కొట్టు వద్ద ఆగి లచ్చన్న అంతా బాగేనా అంటూ యజమానిని పలకరిస్తూ మామూలు మనిషిలా బల్లపై కూర్చొని టీ తాగుతూ కార్యకర్తలతో గ్రామ సమస్యలు అడిగి తెలుసుకొని అందరిని ఆశ్చర్య పరిచారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి -2లో

### తెలంగాణ రాష్ట్రాన్ని

## పాలించే నైతిక హక్కు కాంగ్రెస్ లేదు






- కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు
- కేంద్రం రేవంత్ రెడ్డి రక్షణ కవచంగా నిలిచింది
- బిఆర్ఎస్ నేత డా.ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్

చురకలు విలేకరి, మల్లాపూర్, **జూలై 10:** తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని బిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా నిలిచిందని ధ్వజమెత్తారు. అక్కడ కేంద్ర ప్రభుత్వం పాలనలో మోదీ ఇక్కడ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు చేసినా తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను దొంగలపాలు చేసి రాష్ట్ర ప్రజలు బాదపడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వమే కావలంటూ గ్రామ గ్రామాన ప్రజలు కోరుకుంటున్నార న్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో, మున్సిపాల్టీలలో బీఆర్ఎస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ -2లో



### రాజకీయాలకు అతీతంగా

## జగిత్యాల అభివృద్ధి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 10** : రాజకీయాలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మిపూర్ గ్రామంలో రూ.40లక్షలతో డబుల్ బెడ్రూం ఇండ్లకు మౌళిక సదుపాయాల కల్పన పనులకు, రూ.20లక్షలతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పనులకు రూ.25లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ వచ్చే భవిష్యత్తు తరాల కోసం రాజకీయం చేయాలని, వచ్చే ఎన్నికల కోసం కాదని, రాజకీయాలకు అతీతంగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. ఇంకుడు గుంతల ఏర్పాటుతో భూగర్భ జలాలు పెరుగుతాయని, ప్రతి ఒక్కరు తమ ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు -2లో

## జర్నలిస్టులకు అండగా ఉంటా

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 10** : జర్నలిస్టులకు అండగా ఉంటానని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎలగందుల రమణ పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు అనంతరం గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఎమ్మెల్సీ పూల బొకే, మెమొంటో అందజేశారు. నూతన కార్యవర్గాన్నికి ఎమ్మెల్సీ రమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల 60 సంవత్సరాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. జగిత్యాల పట్టణ యావరోడు విస్తరణ యుద్ధ ప్రాదిపాదికనతో వెను వెంటనే పూర్తి చేయాలని, కొండగట్టు దేవస్థానం జగిత్యాల జిల్లాలోనే అతి పెద్ద దేవాలయంమని కొండగట్టు దేవాలయా అభివృద్ధి, గత ప్రభుత్వం ఇచ్చిన,గతంలో ఉన్న జీవోలు అన్ని అమలు చేయాలని అదనంగా పనులు చేపట్టాలని వెల్లడించారు. ఎంత మేరా ఫండ్ వచ్చింది ఎంతవరకు పనులు జరిగాయని, ఇంకేమైనా పనులు జరగవలసి ఉన్నదా దీనిపై పూర్తి వివరాలు నివేదిక ఇవ్వవలసిందిగా వారు సూచించారు. భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు అందించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ నూక పెల్లి అర్బన్ కాలనీ మౌలిక సదుపాయాలపై మాట్లాడుతూ డబల్ బెడ్ రూములు పేదలకు ఇచ్చినప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో -2లో

### రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు ప్రథమ స్థానం




చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 10 : అబాకస్ ద్వారా విద్యార్థులకు చాలా లాభాలు కలుగుతాయని ముఖ్యంగా వారి మేధస్సు పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో ప్రథమ బహుమతులు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కాలం నుండి కొనసాగుతున్నటువంటి అబాకస్ పాఠశాలల్లో సైతం చక్కటి ప్రణాళికల ద్వారా రూపొందించడం జరుగుతుందని చెప్పారు. దీనిని సాధన చేసిన వారికి విశ్లేషణాత్మక ఆలోచన ధోరణి ఉంటుందని, జ్ఞాపకశక్తి మరియు పోటీ తత్వాన్ని పెంచుకుంటారని అభిప్రాయప డ్డారు. నేటి కాలంలో అబాకస్ కు చాలా క్రేజ్ ఉన్నదని దేశ విదేశాల్లో సైతం ఈ అబాకస్కు చాలా విశిష్టత ఉందని చెప్పారు ప్రస్తుతం భారత దేశంలో సైతం చాలామంది విద్యార్థులు ఈ పురాతన పద్ధతి ద్వారా గణిత శాస్త్రంలో నైపుణ్యాన్ని సాధిస్తూ వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధిస్తున్నారని చెప్పారు అబాకస్ యొక్క విశిష్టతను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు దీనిపై దృష్టి సారింప చేసే విధంగా శ్రద్ధ పెట్టాలని కోరారు ముఖ్యంగా అబాకస్ -2లో

# దేవుడి ప్రతి రూపమే గురువు

**-నామ జపం ద్వారానే దేవుడి అనుగ్రహం**
**-శ్రీ శ్రీ శ్రీ సద్దురు స్వామిసమర్ధ మహారాజ్ అభిభాషణ**
**-దుబ్బాక ఆశ్రమంలో స్వామి దర్శనం చేసుకున్న జగిత్యాల భక్తులు**





**జగిత్యాల ప్రతినిధి జులై 10 :** దేవుడి ప్రతిరూపమే గురువని,గురువుకు సేవ చేస్తే చాలని ఆయన అన్ని చూసుకుంటాడని శ్రీ శ్రీ శ్రీ సద్గురు స్వామిసమర్థ మహారాజ్ అన్నారు. గురుపౌర్ణమినీ పురస్కరించుకొని సిద్ధిపేట జిల్లాలోని సద్గురుస్వామి సమర్థ మహారాజ్ ఆశ్రమానికి జగిత్యాలకు చెందిన నీలం దశరథ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం మహిళలు, భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సద్గురు స్వామిసమర్థ మహారాజ్ భక్తులనుద్దె శించి అభిభాషణ చేస్తూ..గురువు వద్ద సద్గుణంతో ఉంటూ గురువు మాటను పాటిస్తూ ఉంటే ఆయన జ్యానాన్ని ప్రసాదిస్తాడని,అందుకు గురువు చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు.గురువు అంటే ఒక పర్వతం, ఒక గుడి లాంటివారని,గురువు దగ్గర అహం ప్రదర్శించకుండా ఉంటే శిష్యులను గురువు ఎప్పుడు పర్యవేక్షిస్తుంటాడని స్పష్టం చేశారు.గురువు, శిష్యులు బంధం జన్మ జన్మల అనుబంధమని చెబుతూ గురువుపై నమ్మకంతో ఉంటే మనకు ఏది కావాలో, సమయం వచ్చినప్పుడు గురువు అడగకుండానే ఇస్తారని సద్గురు స్వామిసమర్థ మహారాజ్ పేర్కొన్నారు.తల్లి, తండ్రి, గురువు, ధైవాన్ని పూజించండని,నామ జపం ద్వారానే దేవుడీ అనుగ్రహం దొరుకుతుందన్నారు.గురువుకు సంబంధించిన పారాయణం చేస్తే ఆయనే మనకు అన్ని ప్రసాద్దిస్తాడని చెప్పారు.ప్రాపంచిక స్థితి నుండి ఆధ్యాత్మిక స్థితికి మార్చడమే మనం నమ్మిన దేవుడు ఇచ్చే గొప్ప వరమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం పనిచేయాలని సూచించారు. రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆశ్రమానికి మహిళలు భక్తులు తరలిరాగా క్యూ పద్ధతిలో స్వామివారిని దర్శించుకుని తమ సమస్యలు చెప్పుకుని ఉపశమనం పొందారు.స్వామిని దర్శించుకున్న వారిలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, శోభా, నాగరాజు, వంగల కిషన్, ధనుంజయ్, చక్రపాణి,బట్టు రాజు, సభిత, రాణి, వీణ, లహరీ, లావణ్య, దివ్య,తదితరులున్నారు.

# డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానించిన మాజీ సర్పంచులు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (10) :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన భారత రాష్ట్ర సమితి నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో ఇబ్రహింపట్నం మండల మాజీ సర్పంచ్‌లు సంఘం సాగర్,పిసు తిరుపతిరెడ్డిలు శాలువాతో సన్మానించి స్వాగతం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సేవ సంఘ్ పట్టణ అధ్యక్షులుగా రాకేష్



**చురకలు విలేకరి, రాయికల్, జులై 10 :** ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ రాయికల్ పట్టణ అధ్యక్షులుగా భూక్యా రాకేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, రాయికల్ మండల అధ్యక్షులు గూగ్లవత్ చిరంజీవి నాయక్,ప్రధాన కార్యదర్శి భూక్యా శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (10) :** పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురంవారం మండలం లోని పలు గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కు లను నర్సింగరావు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్) ఎంతగానో దోహదపడు తుందన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాం గంగాధర్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్, సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి ,నాంపల్లి వెంకటాద్రి పెంట లింబద్రి,క్యాతం తిరుపతి రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి,నల్ల రామ్ రాజ్,సంగని మారుతీ, తరి రామనుజం, పట్నం నర్సయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి పరామర్శ



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 10 :** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ రామ భక్త ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ తల్లి మెరుగు రామక్క ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం నరేష్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంత్రి వెంట మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,సీనియర్ నాయకులు బందెల ఉదయ్ గౌడ్,గంద్రశ్రీకాంత్‌రావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# ఈ నెల 12న సివిల్స్ ఉచిత శిక్షణ కొరకు ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్

**చురకలు విలేకరి జగిత్యాల జులై (10) :** తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రము తెలంగాణ బీ.సి.స్టడీ సర్కిల్ వారిచే హైదరాబాద్ లో 9 నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత శిక్షణ కొరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా (జగిత్యాల, పెద్దపల్లి), మంచిర్యాల్ జిల్లా కీ చెందిన అభ్యర్ధులకు ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ తేది 12-07-2025 (రెండవ శనివారం) నాడు ఉదయం 12:00 p.m గంటల నుండి 2:00p.m గంటల వరకు నిర్వహించబడునని వెల్లడించారు. ఆన్లైన్ లో ధరఖాస్తు చేసిన అభ్యర్ధులు వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో, వారికి కేటాయించిన సమయములో సంబంధిత ఇంజనీరింగ్ కళాశాలలో, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తో హాజరుకావలన్నారు. పరీక్ష సమయం రెండు గంటలు.అభ్యర్ధులు హాల్ టికెట్లు వెబ్ సైట్ http://tgbcstudycircles.cgg.gov.in నుండి డౌన్ లోడ్ చేసుకోవలసిందిగా కోరుతున్నారు.అభ్యర్ధులు సంబంధిత కళాశాలలో పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్ తో 30 నిముషాలు ముందుగా చేరుకోవాలని సూచిస్తున్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ : 0878 – 2268686 లో బీ.సి.స్టడీ సర్కిల్, కరీంనగర్ కార్యాలయంలో ఆఫీస్ పని వేళలలో సంప్రదించాలని రవి కుమార్ తెలిపారు.

# శంకర్ భవిష్యత్తులో రాజకీయాల్లోకి రావాలి



**చురకలు విలేఖరి,పెద్దపల్లి, జూలై, 10 :** టీఎన్జీవో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణపెద్దపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరు శంకర్ తన 47వ జన్మదినాన్ని పురస్కరించు కొని గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు పెద్దపల్లి జిల్లా కేంద్రం పెద్ద కలువల వెంకటేశ్వర కళ్యాణమండపంలో జరిగిన బొంకూర్ శంకర్ జన్మదిన వేడుకల్లో తాడూరు శ్రీమన్నారాయణ తో పాటు సీనియర్ జర్నలిస్టు పెన్ టీవీ యూట్యూబ్ స్థాపకుడు కట్ట నరేంద్ర చారి పాల్గొన్నార. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ శంకర్ జిల్లా ఉద్యోగులను ఏకతాటిపై నడుపుతూ వారి అభిమానాన్ని చూరగొన్నట్లు పేర్కొన్నారు శంకర్ లాంటి ఉదార సభావుడు ప్రజా ప్రాథమిక రంగంలో కూడా రావాలని తాడూరు శ్రీమన్నారాయణ కట్ట నరేంద్ర చార్యులు ఆకాంక్షించారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**చురకలు విలేకరి, బీర్ పూర్, జులై 10 :** బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బీర్ పూర్, సారంగాపూర్, రాయికల్ మండల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చైర్ పర్సన్ ఎరుకల నారాయణ ఆధ్వర్యంలో నేడు పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం బీర్ పూర్ రైతువేదికలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామని, వినియోగదారుల విద్యుత్ సమస్యలను ముఖాముఖి ద్వారా తెలుసుకొని పిర్యాదు స్వీకరించి వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విద్యుత్ అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ సిందూర్ శర్మ, ఏఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి

**-వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలి**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 10 :** జగిత్యాల పట్టణంలో రూ. 140 కోట్లతో జరిగే అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బిఎస్. లతతో కలిసి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నా మని, అర్బన్ హౌసింగ్ కాలనీ, డబుల్ బెడ్రూం,ఇందిరమ్మ కాలనీల్లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మలు, వీధి దీపాల ఏర్పాటుకు అంచనాలు రూపొం దించాలని అధికారులను కోరారు. పట్టణంలో నూతనంగా మంజూరైన రోడ్లకు డ్రైనేజి, పైపులైన్లకు విషయంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని, రోడ్డు వేసిన తర్వాత మళ్లీ తవ్వడం వంటి పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షకాలం కాలం దృష్ట్యా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, తడి, పొడి చెత్త సేకరణపై ఆర్పిలతో వార్డు అధికారులు అవగాహన కార్యక్రమాలు, కరపత్రాలను పంపిణీ చేయాలన్నారు. నూతన నిర్మాణాల విషయంలో లేఅవుట్, చట్టబద్ధ అనుమతితోనే నిర్మాణాలను చేపట్టాలని, వార్డు అధికారి నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల న్నారు. ఈ సమావేశంలో కమిషనర్ స్పందన, ఏఈలు శరణ్ తేజ, అనిల్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్సంగ సదనములో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**-సత్సంగ సదనం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాముని భక్తులు శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందా రాజుల విగ్రహానికి పాలాభిషేకం ప్రత్యేక పూజలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 10 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువారము సత్సంగ సదనం వ్యవస్థాపకులు శ్రీరాముని భక్తులు శ్రీ శ్రీ శ్రీ సరస్వతీ గోవిందరాజుల విగ్రహానికి పాలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా భక్తిశ్రద్ధలతో గురుపూజోత్సవం జరుపు కున్నారు. గోవిందా రాజుల పాలరాతి విగ్రహాన్ని ఆవు పాలతో పాలాభిషేకం జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో గురు పూజోత్సవం భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్సంగ సదనం భక్తులు ద్యాప దేవయ్య యాదవ్ గోషిక దాసు , పోతు ఆంజనేయులు,సనుల ఈశ్వర్, బండారి బాల్ రెడ్డి,రాముగుప్తా,మేగి నర్సయ్య ,పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, గంట వెంకటేష్ గౌడ్,పద్మక్క, శ్యామల,గంట అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు హారే రామ నామస్మరణతో సత్సంగ సదనం మారుమోగింది. అనంతరం భక్తులకు తీర్థ సిరా ప్రసాదాన్ని వితరణ చేశారు.

**శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపూజోత్సవం**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గుండయ్య శర్మ ఆధ్వర్యంలో శ్రీ శిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా భక్తిశ్రద్ధలతో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి ఆలయ ప్రధాన అర్చకులు గుండయ్య శర్మ తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

**ఆశ్వీణి హాస్పిటల్‌లో డాక్టర్ సత్యనారాయణస్వామికి సన్మానం**

మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామిని మండలంలోని ఆర్ఎంపి వైద్యులు గురుపూజోత్సవం సందర్భంగా శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించి గురుపూజోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

## ఇంట్లో ఒంటరిగా ఉన్నవారు,

# ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**-సీపీ గౌస్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూలై 10 :** ఇంట్లో ఒంటరిగా నివసించేవారు, ముఖ్యంగా మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం ఐపీఎస్ ప్రజలకు సూచించారు. ఇటీవల కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలో ఒంటరిగా నిద్రిస్తున్న మహిళ మెడలో నుండి దుండగులు పుస్తెల తాడును లాక్కెళ్లిన ఘటనను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జాన్ రెడ్డి, సిబ్బంది తక్షణమే స్పందించి నిందితులను పట్టు కుని, సొత్తును స్వాధీనం చేసుకున్నారని, నిందితులను జైలుకు పంపించారని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించా రు. నిద్రించే ముందు తలుపు గడియలు సరిగ్గా వేసుకున్నారని నిర్ధారించు కోవాలని సూచించారు. ఊరెళ్లేవారు ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదు ను బ్యాంకు లాకర్లలో భద్రపరుచు కోవాలని లేదా సురక్షితంగా దాచు కోవాలని, బీరువా తాళాలను వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఐపీ సీసీ కెమెరాల ద్వారా ఇంటి పరిసరాలను మొబైల్‌లో పరిశీలించుకోవచ్చని తెలిపారు. బయట గేటుకు తాళం వేయకుండా లోపలి నుండి గొళ్ళెం వేసి, ఇంట్లోపల, బయట లైట్లు వేసి ఉంచాలని సూచించారు. అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు లేదా వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లే ముందు చుట్టుపక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలు, అపార్ట్‌మెంట్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానిక నివాసితులు సంఘాలుగా ఏర్పడి రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని, దొంగతనాలను అరికట్టడానికి 50 నుండి 100 మందితో కూడిన సం ఘాలు ఏర్పడి వాచ్‌మెన్‌ను నియమిం చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే నేరాలను నియంత్రించవచ్చని సీపీ ఆశాభావం వ్యక్తం చేశారు.



# మన్నెగూడెంలో పొలంబాట కార్యక్రమం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 10 :** జగిత్యాల జిల్లా బీమారం మండలంలోని మన్నెగూడెంలో గురువారం జగిత్యాల జిల్లా డి.ఈ టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్ గంగారాం ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు విద్యుత్ పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ గంగారాం రైతులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ మోటార్లకు ఫైబర్ స్టార్టర్ బాక్సులు పెట్టుకోవాలని , మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని వాటి వల్ల విద్యుత్ ఆదా అవుతూ మోటార్ మన్నిక ఎక్కువ కాలం వస్తుందని కెపాసిటర్ పెట్టీ ప్రాక్టికల్ గా చూపించారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న మా దృష్టికీ తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం ఏఈ అశోక్ , సబ్ ఇంజనీర్ హరిప్రసాద్, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు రఘు , మనోజ్ , రైతులు వినియోగదారులు పాల్గొన్నారు.

# జ్ఞానోదయలో గురు పౌర్ణమి వేడుకలు




**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 10 :** మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఇస్రో సైంటిస్ట్ సత్యనారాయణను ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గురు పౌర్ణమి పురస్కరించుకొని కళాశాల అధ్యాపక గురువులను సన్మానించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటకుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు,అధ్యాపక బృందం,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రీయిబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి



**చురకలు విలేకరి, ఎండపల్లి, జులై 10 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమ పథకాలను ఎత్తివేసే యోచనలో ఉందని వదంతులు వస్తున్న క్రమంలో తక్షణమే విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే ట్రస్ట్ బ్యాంకు నిధి అనే కొత్త ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారని, ఈ ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సు చదువుతూ రాణిస్తుంటే, ప్రభుత్వం ఓర్వ లేక పోతుందని, అందుకే ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే దురాలోచనతోనే పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేస్తే సహించేది లేదని, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్ని బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసన, ఉద్యమ కార్యక్రమాలు చేపడతామన్నారు.

# ప్రజాహిత కార్యక్రమాల్లో పాలుపంచుకుందాం

**-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 10 :** ప్రజాహిత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరం పాలుపంచుకుందామని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ఆదర్శనగర్ సాన గార్డెన్లో లైన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 4న రొంపి కుంట గ్రామంలో కంటి చికిత్స క్యాంపును నిర్వహించడం జరుగుతుం దని పేర్కొన్నారు. ప్రతి సభ్యుడు సభ్యత్వ సుమను చెల్లించి లైన్స్ క్లబ్ ఎదుగుదల కు తోడ్పాటు చేయాలని పేర్కొన్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వారు మన లైన్స్‌క్లబ్ సహకరిస్తున్నం దుకు వారికి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు చేయూత నిచ్చే సమయంలో ప్రతి సభ్యులు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని సాన రామకృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ పి విజయ్ కుమార్,లయన్ సభ్యులు కోలేటి మారుతి మచ్చగిరి రాము బొజ్జ రాజాసాగర్ లఘు శెట్టి చంద్రమౌళి, కుమార్,చొప్పరి సంతోష్ పాల్గొన్నారు.

# ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 10 :** ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘణంగా గురువారం జరుపు కున్నారు,స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో కేకే మహేందర్ రెడ్డి పేరిట ఆలయ ప్రదాన అర్చకులు గుండయ్యశర్మ ఆర్చానా ప్రత్యేక పూజలు చేశారు, పాత బస్టాండ్ లో కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం స్థానిక ఆశ్వీణి హాస్పిటల్‌లో రోగులకు పండ్లు బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు,మర్రి శ్రీనివాస్ రెడ్డి , విజయ్ రెడ్డి. పందిర్ల లింగం గౌడ్ ,బండారు బాల్రెడ్డి దండు శ్రీనివాస్ , సూడిద రాజేందర్ , నంది కిషన్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటా

**-రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 50 వేల,విప్ స్వంతగా 20వేల ఆర్థిక సహాయం అందజేత**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 10 :** సిరిసిల్ల నియోజకవర్గనికి చెందిన టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందిగా విషయం తెలుసుకున్న విప్ మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని, విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లల పై చదువులకు అండగా ఉంటానని తెలిపారు. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రసాద్ తల్లిదండ్రుల ఆరోగ్య చికిత్సకు ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప రెడ్డి, డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, ప్రింట్ %డ% ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడ జగదీశ్వరశర్మ ఆశీస్సులు తీసుకున్న గంగాడి కృష్ణారెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక జూలై 10 :** గురు పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం వీణవంక బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి వేద పండితులు గూడ జగదీశ్వర శర్మ ను సత్కరించి, ఆశీస్సులు ను తీసుకున్నా బిజెపి పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వారు మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా సాధువులు, స్వామీజీలు, గురువులు, సాంప్రదాయ సాంస్కృతిక కలల మాస్టర్లు, పాఠశాలలో పదవ పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులను సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే వీణవంక మండల కేంద్రానికి చెందిన గురువులు, వేద పండితులు గూడ జగదీశ్వరశర్మనుమర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించి, ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,ఆదిరెడ్డి, వీరాస్వామి, స్వామి, అయిత రాంబాబు,నాగరాజు, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, హరీష్, దామోదర్,కొండల్ రెడ్డి, అప్పని కొమురయ్య, తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పురస్కారాలకు ఆహ్వానం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 10 :** జాతీయస్థాయి పురస్కారాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి(రిజిస్టర్డ్). సంయుక్తంగా నిర్వహించనున్న జాతీయ స్థాయి పురస్కారాలకు వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు. వారి ప్రతిభ కు తగినట్లు మహిళలకు రుద్రమదేవి శౌర్య పురస్కారాలుబీ సామాజిక సేవలకు మధర్ థెరిస్సా సేవా పురస్కారాలు,సాహితీ సేవకులకు కాళోజీ సాహిత్య పురస్కారాలుబీ ఇతర రంగాల వారికి తెలంగాణ ఐకాన్ పురస్కారాలు అందజేస్తాం. దీనికి గాను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. దీనికి గాను సామాజిక సాహితీ సేవ విద్య వైద్య సాంస్కృతిక రంగాలు సినిమా ఏ రంగం వారు అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించండి. 8096677409. 86886 03130. ఎంపిక చేసిన అనంతరం అవార్డుల ఫంక్షన్ వేదికను తెలియజేయడం జరుగుతుందని మధు ధర్మారెడ్డి అన్నారు.

# సింగరేణి డైరెక్టర్ (పా)ను కలిసిన ఐఎన్టియుసి నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 10 :** ఇటీవల సింగరేణి డైరెక్టర్ (పా) నియామకమైన ఐఏఎస్ పొట్రు గౌతమ్ ను కలిసిన ఐఎన్టియుసి అర్జి త్రి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూల బొకే అందజేయడం జరిగింది అనంతరం పలు విషయాలపై చర్చించడం జరిగింది. కార్మికుల సంక్షేమం పెద్దపీట వేయాలని కోరుతూ ఉత్పత్తి కోసం చేసే ప్రణాళికలు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతి, ఎల్లంకి రామారావు, మడ్డి రాజకుమార్, ఉయ్యాల కుమారస్వామి, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్,వెంకటస్వామి, సదానందం, రవి , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సర్వన్ నాయక్, రిజిస్ట్రేషన్ కమిటీ మెంబర్ సత్రం సమ్మయ్య, బుద్దే సదానందం మరియు నాయకులు బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్, బిక్ష నాయక్ ,గిరవేన కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రానికి పొన్నం చేయూత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 10 :** తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి మాజీ ఉపసర్పంచ్ అనిల్ గౌడ్ తన సొంత ఖర్చులతో రూ.5 వేల విలువ గల రిజిస్టర్ బుక్కులను గ్రామ ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు హెల్త్ సెంటర్‌లో గురువారం అందించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని,ఆరోగ్య కేంద్రంలో ఎలాంటి సమస్యలు ఉండకూడాదని చేయూత ఇచ్చినట్లు వెల్లడించారు.ఏదైనా అవసరం ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. గ్రామ ప్రజల కోసం ఎలాంటి సాయమైనా చేయానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుర్రాల వెంకటయ్య, గుర్రం జగదీష్, పోతుగంటి సంపత్, సుధగొని శ్రావణ్, కొలిపాక కిరణ్,అలువాల కనకరాజేశం, మార్క సారయ్య, కొలిపాక మణిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా గురు పూర్ణిమ ఉత్సవాలు

## -వ్యాసుని పూజిస్తే అనుగ్రహిస్తాడు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 10 :** గురుపౌర్ణిమ పుణ్య తిథిని పురస్కరించుకొని ఆధ్యాత్మిక గురువులైన పురాణ శిఖమని, బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ శర్మ,బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకటరాజం శర్మలను ప్రముఖ క్రికెట్ కామెంటేటర్లు మహా వాది సుధీర్, మహావాది విజయాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కిందక్కుతుందని, పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యా బుద్ధులు నేర్చుకునేవారన్నారు. ఆశ్రమం లోనే ఆయనతోపాటు నివశించేవార న్నారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది రంగి నగేష్, రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ అధికారి గులుకోట మధుకర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

**గురుపౌర్ణిమ విశిష్టత :**

ఆషాఢ శుద్ధపౌర్ణమిని'గురుపూర్ణిమ' 'వ్యాసపూర్ణిమ' అని అంటారు.ఈ రోజున గురువులను పూజించి, గౌర వించడం సంప్రదాయం.గురు పూర్ణిమ రోజునే వ్యాసమహర్షి జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినాన్ని ఒక మహాపర్వదినంగా జరుపుకోవడం తరతరాలుగా కొనసాగు తోంది.ఈ రోజున గురు భగవానుడిని ,



వ్యాస మహర్షిని పూజించే వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి. 'గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః' గురు పౌర్ణమి చాతుర్మాస దీక్ష ప్రారంభ సమయంలో వస్తుంది. యతులు ఎక్కడకీ వెళ్లకుండా ఒకచోట ఉండి జ్ఞానబోధ చేసే సమయమే ఈ చాతుర్మాసం.ఈ కాలంలోని తొలి పౌర్ణమి గురుపౌర్ణమి. అంటే తమకు సమీపంగా నివసిస్తున్న తపస్సంపన్నులను సమీపించి, పూజించి , జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురు పౌర్ణమి భూమికగా నిలుస్తుంది. గురుపూజ శ్రేష్ఠమైంది.దీని వెనుక ఒక విశిష్టత దాగి ఉంది.

**పురాణాల కథనం ప్రకారం**

పూర్వం వారణాసిలో బీద బ్రాహ్మణ దంపతులు నివాసం ఉండేవారు.ఆ బ్రాహ్మణుని పేరు వేదనిధి.ఆయన సతీమణి పేరు వేదవతి.ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక చింతన , భక్తి జ్ఞానం కలిగి జీవించే ఈ దంపతులకు సంతానం లేదు.ఎన్ని నోములు నోచి,వ్రతాలు చేసినా ఫలితం లేకపోయింది. ఇదే సమయంలో వారణాసిలో ఉండే వ్యాసభగవానుడు రోజూ మధ్యాహ్న సమయంలో రహస్యంగా గంగానదికి స్నానానికి వస్తూ ఉంటారని తెలుసుకున్న వేదనిధి ఎలాగైనా ఆయన దర్శించుకోవాలని భావించాడు.ఆ రోజు నుంచి వ్యాసుడి కోసం వేయికళ్లతో వెతకడం ప్రారం భించాడు.ఈ నేపథ్యంలో ఒకరోజు భిక్షువు రూపంలో చేతిలో దండం , కమండలం ధరించిన వ్యక్తిని చూసిన వేదనిధి వెంటనే అతడి పాదాలపై పడి నమస్కరించాడు. ఆ భిక్షువు మాత్రం కసురుకున్నా సరే పట్టిన పాదాలను మాత్రం విడవకుండా లి'మహానుభావా తమరు సాక్షాత్తు వ్యాస భగవానులని నేను గ్రహించాను. కాబట్టి మిమ్మల్ని శరణు పొందగోరు చున్నాను' అని అంటాడు.ఆ మాటలకు ఖంగుతిన్న ఆ సన్యాసి గంగానది ఒడ్డున నలుదిశలా చూస్తూ,ఎవరైనా తనను చూస్తున్నారే మోనని పరికించాడు. వెంటనే వేదనిధిని ఆప్యాయంగా పైకిలేపి ఏమి కావాలో కోరుకోమంటారు. రేపు నా తండ్రి పితృకార్యం , దానికి తమరు బ్రాహ్మణార్థమై అతిథిగా మా ఇంటికి తప్పక విచ్చేయాలని వేడుకుంటాడు. వేదనిధి ఆహ్వానాన్ని మన్నించి మహర్షి దీనికి అంగీకరిస్తాడు.దీంతో సంతోషం గా ఇంటికి చేరుకున్న వేదనిధి తన సతీమణికి గంగానదీతీరంలో జరిగిన వృత్తాంతమంతా వివరించాడు.ఇచ్చిన మాట ప్రకారం మర్నాడు ఉదయమే వారి ఇంటికి విచ్చేసిన వ్యాసభగవాను డిని ఆ దంపతులు సాదరంగా లోనికి ఆహ్వానించి అతిథి సత్కారాలు చేసి పూజించారు. అనంతరం దేవతార్చనకు తులసీదళాలు , పువ్వులను సిద్ధం చేసి , శ్రాద్ధవిధులను విధి విధానంగా నిర్వహించి,అనంతరం వ్యాస భగవాను నికి సాష్టాంగ నమస్కారం చేశారు. వారి ఆతిథ్యానికి సంతుష్టుడైన ఆయన వారికి ఏ వరం కావాలో కోరుకోమ న్నారు.స్వామి ఎన్ని నోములు , వ్రతాలు చేసినా సంతానభాగ్యం మాత్రం లేదని , ఆ వరాన్ని ప్రసాదించాలని వేడుకున్నా రు.వారు కోరుకున్న వరాన్ని అనుగ్రహిం చిన మహర్షి త్వరలోనే తేజోవంతులు , ఐశ్వర్యవంతులైన పది మంది పుత్రులు జన్మిస్తారని ఆశీర్వదించాడు. వ్యాసుడి అనుగ్రహంతో వేదనిధి,వేదవతి సంతాన యోగం లభించింది.సుఖసంతోషాలతో జీవిత చరమాంకంలో విష్ణుసాయు జ్యాన్ని పొందగలిగారు.కాబట్టి వ్యాసపూర్ణిమ రోజున మహామునిని ప్రార్థిస్తే ఆయన అనుగ్రహం లభిస్తుందని పండితులు వివరిస్తున్నారు.

# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన హజరత్ షేర్అలీ బాబా దర్గా

## -రేపు సందల్ మహెూత్సవం..ఎల్లుండి ఉర్సు ఉత్సవాలు
## -ఉత్సవాలు జయప్రదం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ

**చురకలు ప్రతినిధి, కరీంనగర్, తిమ్మాపూర్, జూలై, 10 :**

నగరంలోని 8వడివిజన్ అలుగునూర్ రెవెన్యూ పరిధిలోని తీగల వంతెన ప్రక్కనగల హజ్రత్ సయ్యద్ షేర్ అలీ బాబా 62వ ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ పిలుపునిచ్చారు. ఈఉర్సు ఉత్సవాల్లో భాగంగా శనివారం సందల్ మహెూత్సవం ఉంటుందని, ఆదివారం ఉర్సు ఉత్సవాలతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. గత 61 సంవత్సరాలుగా షాసాహబ్ మొహల్ల నుంచి సందల్ గంధ లేపనం మహెూత్సవం ర్యాలీగా కేబుల్ బ్రిడ్జి మీదుగా దర్గాకు చేరుకుంటుందని చెప్పారు. గతంలో శాసహాబ్ వీధికి చెందిన దివంగత హాజీరాబీ సందల్ గంధ లేపనంను తీసుకెళ్లే వారని, ఆమె మరణాంతరం ఆమె వారసులైన మహమ్మద్ అబ్దుల్ బారి వసీంతో పాటు



దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ, మొహసీబోద్దిన్ మొయిజ్ ఆధ్వర్యంలో ఈఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉరుసు ఉత్సవాలకు వచ్చే వందలాదిమంది ప్రజలకు, ప్రతియేటా షాసాహాబ్ వీధికి చెందిన సయ్యద్ నదిముద్దీన్ ఖాద్రీ ఆయన సోదరుల తరఫున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో యూసుఫ్ బేగ్, నదీమోద్దీన్ ఖాద్రి, ఫహీమోద్దీన్, మున్నా, ఆయుబ్ ఖాన్, సలీం, అలీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న సుద్దాల అనూష

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 10 :**

కాకతీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో ధర్మపురి మండలానికి చెందిన సుద్దాల అనూష డాక్టరేట్ సాధించింది. స్టడీస్ ఆన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ప్యూర్ అండ్ డొపేడ్ (అల్ అండ్ క్యూ )నిఖిల్ ఆక్సైడ్




తిన్ ఫిలిం బై ఏ డీప్ కోటింగ్ టెక్నిక్ అనే అంశంపై ఆచార్య రాలు సిజే. శ్రీలత పర్యవేక్షణలో తితీస్ సమర్పించగా డాక్టరేట్ సాధించినట్లు కేయూ పరీక్షల నియంత్రన అధికారి ఆచార్య కృష్ణమాచారి ప్రకటించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కలపేట్ గ్రామానికి చెందిన డాక్టర్ అనూష రైతు కుటుంబంలో జన్మించి గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల విభాగంలోని సహ పరిశోధకులతో పాటు ఆచార్య సిబ్బంది ఉద్యోగులు మిత్రులు పలువురు కేయూ అధికారులు అనుషాను ప్రశంసించారు.

# గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 10 :** వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు వేణుమాధవ్ గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. హుస్నాబాద్ మండలానికి చెందిన వేణుమాధవ్ ఏడాది క్రితం బదిలీపై మద్దిమల్ల పాఠశాలకు వచ్చారు. ఈనెల 7న స్కూల్ నుంచి స్కూటీపై వీర్నాపల్లికి వెళ్తుండగా గుండెపోటు రావడంతో వెంటనే తనను హాస్పిటల్కు తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో షుగర్, బిపి ఎక్కువ కావడంతో మృతి చెందినట్లు సమాచారం. కాగా తన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 10 :** వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అర్హులైన వారిని ముఖమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఏదో రకంగా సహాయం అందే విధంగా కృషి చేస్తున్నామని ప్రజల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో దానవేణి రమేష్,కటకం దేవయ్య,కుర్ర రాజేశ్వరి,గాజుల తిరుపతి,పెనుకుల సాయి కిరణ్,మహమ్మద్ యూసుఫ్, అస్మా సుల్తానా ఉన్నారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన న్యాయశాఖ ఉద్యోగులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 10 :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గురువారం న్యాయశాఖ ఉద్యోగులు జగిత్యాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల క్యాడర్ స్ట్రెంత్, ఇతర సమస్యలపై వినతిపత్రం మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల న్యాయశాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షులు రామడుగు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు షఫీ, ప్రధాన కార్యదర్శి చిరంజీవి చారి, కోశాధికారి గంగారెడ్డి, మహిళా విభాగ ప్రతినిధి శైలజ, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారసింహుడి గిరిప్రదక్షణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేటలోని గుట్టపై వెలసిన నాగపెల్లి లక్ష్మీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం లోగురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి గురు పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు ఘనంగా గిరి ప్రదక్షిణ చేశారు.భక్తి శ్రద్ధలతో భజనలు చేసుకొంటూ లక్ష్మీ సమేత నారసింహుడి పల్లకి మోస్తూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం కిషన్ రావుపేటకు చెందిన కుమ్మరి మౌనిక సతీష్ లు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రయివేటు మెడికల్ కాలేజీ వద్ద తీన్మార్ మల్లన్న టీం ధర్నా



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 10 :** కరీంనగర్ మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మకల్ గ్రామ శివారు ఓ ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదువుకుంటున్న ట్రైనీ విద్యార్థులకు రావలసిన స్టైఫండ్ ఇవ్వాలని గత నెల ఒకటవ తేదీన డక్టర్స్ దినోత్సవ రోజు సందర్భంగా యజమాన్యాన్ని అడిగినందుకు 62 మంది జూనియర్ సర్జన్లను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ ఘటనపై స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన టీం కి ఇచ్చిన ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న టీంతో కలిసి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా నిరసనకు దిగారు. నిరసనలో ట్రైనీ వైద్యులపై వేసిన సస్పెండ్ ను వెంటనే ఎత్తివాలని, వారికి రావాల్సిన స్టైఫండ్ ప్రతినెల కేటాయించాలని, ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం యాజమాన్యానికి సిగ్గుచేటని నినాదాలు పలికారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు రావాల్సిన స్టైఫండ్ పైసలు మెడికల్ కాలేజీ యాజమాన్యం మింగేయడం సిగ్గుచేటని అన్నారు. గత కొన్నేళ్లుగా ఓపిక పట్టిన ట్రైనీ డాక్టర్లు డాక్టర్ల దినోత్సవం రోజు స్టైఫండ్ చెల్లించాలని అడిగితే జూనియర్ సర్జన్లను సస్పెండ్ చేయడం ఎంత వరకు సరైనది అన్నారు. పైగా విద్యార్థులు మీడియాను సంప్రదిస్తే ఎగ్జామ్స్ అయ్యాక సర్టిఫికెట్లు ఇవ్వమని డాక్టర్లు అయ్యుండి గుండాలలాగ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే తత్వాన్ని అనగదొక్కే అధికారం మికేవారిచ్చారని అడుగుతూ గత కొన్నేళ్లుగా ట్రైనీ డాక్టర్లకు రావాల్సిన స్టైఫండ్ మొత్తాన్ని అక్రమంగా కాజేస్తున్నారని పోలీసులకు తెలుపుతూ ఇట్టి సంఘటనపై పోలీసులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కరీంనగర్ నగర నడిబొడ్డున వైద్య విద్యార్థులకు ఇంతటి అవమానం జరిగినా కూడా ఇంతవరకు ప్రతిపక్షాలు కానీ, పాలక పక్షం కానీ, విద్యార్థి సంఘాలు ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. నాయకులు, సంఘాలు కాలేజి యమాన్యం సంకలు నకుతున్నారా లేదా డబ్బులకు అమ్ముడుపోయారా అని మండిపడ్డారు. డాక్టర్లను సస్పెండ్ చేసి వారి ఆత్మగౌరవాన్ని భంగం కలిగించిన యాజమాన్యం సస్పెండ్ కు గల కారణాన్ని తెలియజేయాలని అన్నారు. ఇప్పటికైనా కాలేజి యాజమాన్యం బేషరతుగా జూనియర్ సర్జన్లను క్షమాపణ కోరాలని, వెంటనే వారిపై విధించిన సస్పెండ్ ను ఎత్తివేసి, వారికి రావాల్సిన స్టైఫండ్ మొత్తాన్ని ప్రతి నెల అందజేయాలని అన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో సస్పెండ్ కు గురైన విద్యార్థులతో కలిసి మెడికల్ కాలేజిని చుట్టుముడుతామని ఆయన హెచ్చరించారు. నిరసన ఉద్రిక్తం కావడంతో అక్కడికి భారీగా చేరిన పోలీసులు నిరసన చేస్తున్న తీన్మార్ మల్లన్న టీం సభ్యులను అరెస్టు చేసి స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూత్కూరి మధు, భూతం నాగరాజు, ఉపాధ్యక్షులు ఓర్సు రాజు, దురిశెట్టి చెందు టీం సభ్యులు సిరిసిల్ల అంజయ్య, అనిల్, గణేష్, వసీం ఖాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా

## -10 మందిపై కేసులు నమోదు.. 60 లక్షల విలువ గల డాక్యుమెంట్లు స్వాధీనం



**చురకలు విలేఖరి,రాజన్న సిరిసిల్ల, జూలై, 10 :**

జిల్లా పోలీసులు 20 టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. సుమారు 60 లక్షల రూపాయల విలువ గల వివిధ డాక్యుమెంట్లతో పాటుగా తాకట్టు పెట్టుకున్న పలు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ మహేష్ బి గీతే హెచ్చరించారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు, అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చని, అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

## -ఆర్.జి-3 జి.యం.



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 10 :** సింగరేణి సంస్థలో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, సమష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.గురువారం ఓసిపి-2 ఉపరితలగనిలోని ఎస్ అండ్ డి విభాగం నందు బి.ఇ.ఎం.ఎల్. కంపెనీ నుండి సుమారు 4 కోట్ల 91 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల షావెల్ యంత్రాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, సమష్టి కృషితో, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, యంత్రములో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు.యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, భద్రతా నియమాలు పాటించడంలో అలసత్వం వహించవద్దని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తున్న ఓసిపి-2 మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కె. సంపత్, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి. హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ కార్యదర్శి రామిండ్ల మనోహర్, బిఇఎంఎల్ ప్రతినిధి శర్మ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్థల సేకరణను పరిశీలించిన అధికారులు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 10 :** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ కోసం చేపడుతున్న స్థల సేకరణ పనులను గురువారం డిఆర్డిఓ, డిపిఓ, పంచాయతీ రాజ్ ఈఈ , ఎంపీడీవో, ఎంపీఓ కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం అనేది పరిసరాల శుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు అత్యంత అవసరమన్నారు. త్వరితగతిన స్థలాన్ని సిద్ధం చేసి ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ కొరకు కోర్టుకు వెళ్లిన రిటైర్మెంట్ ఉద్యోగులు



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 10 :** మార్చి 2024 నుండి రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బెనిఫిట్స్ చెల్లించడం లేదు. ప్రస్తుతం ఆ బెనిఫిట్స్ మొత్తం పదివేల కోట్లకు చేరుకుంది. ఉద్యోగంలో చేరి అంకిత భావంతో పని చేసిన పిదప రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో వారి కుటుంబానికి చేయాల్సిన పనులు ఎన్నో ఉంటాయి. ఉద్యోగులకు హక్కుగా వెంటనే రావాల్సిన బెనిఫిట్స్ ను ప్రభుత్వం ఇవ్వనందున రిటైర్డ్ అయిన ఉద్యోగులు హై కోర్ట్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి దాపురించిందని రిటైర్డ్ ఉద్యోగులు పేర్కొంటున్నారు. జగిత్యాల జిల్లా నుండి చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు ఈ మధ్యలో హై కోర్ట్ కు వెళ్లగా పన్నెండు వారాల లోపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాల్సిందిగా హై కోర్ట్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందని రిటైర్డ్ టీచర్ నర్సింగ రావు తెలిపారు.

# ఆలయ కమిటీ అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 10 :** కోరుట్ల పట్టణం, ఐలాపూర్ రోడ్‌లో గల పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన ప్రకాశం రోడ్ ముదిరాజ్ సంఘ నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన తుపాకుల భాజన్నను గురువారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 10 :** టియుడబ్ల్యూజే జగిత్యాల జిల్లా ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను కోరుట్ల టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ మండలంలోని విలేకరులపై ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని, గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా చూసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బి. వి.రంగారావు, బట్టు హరికృష్ణ, వినోద్, మహమ్మద్ ముబీన్, రాధారపు నరసన్న, మహమ్మద్ అబ్దుల్ మతిన్, మొహమ్మద్ అలీ, ఖిజార్, మాజ్, శంకర్ శర్మ, రమణ,కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనుల వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 10 :** జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భవనాల నిర్మాణం,మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్,జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్,ఉపాధిహామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని అన్నారు.ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరుశాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని,ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శుభ్రతే ఆరోగ్యానికి మూలం

**-ప్రముఖ వైద్యులు డాక్టర్. స్వీతీ అనూప్**



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 10 :** ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వామ్యం కావాలని ప్రముఖ వైద్యులు డాక్టర్. స్వీతీ అనూప్ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి దోమల వల్ల వచ్చే ప్రాణాంతక రోగాలను నివారించవచ్చని, నీటి నిల్వలు తొలగించాలన్నారు.తాగు నీటిని ఎప్పుడూ గోరువెచ్చగా ఉంచాలని, ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగి, తాజా వంటకాలను మాత్రమే తినాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా సమాజాన్ని కూడా ఆరోగ్యవంతంగా ఉంచేందుకు భాగస్వాములవ్వాలని శుభ్రతే ఆరోగ్యానికి మూలమని, మీ ఆరోగ్యం – మీ చేతుల్లో ఉందని ఆమె తెలిపారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 10 :** తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ( అటానమస్ ) కళాశాల ఆవరణలో గల సాయిబాబా ఆలయం లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు ఆలయ పూజారులు వేద శ్లోకాల మంత్రోచ్ఛరణల మధ్య సాయిబాబా దేవుడికి అభిషేకం సహా ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూలతో, మామిడి అరటి ఆకులు తోరణాలతో అలంకరించారు ఆలయ ప్రాంగణం రంగుల మయం చేశారు మధ్యాహ్న హారతికి జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు చైర్ పర్సన్ జువ్వాడి విజయ, సెక్రటరీ కరెస్పాండెంట్ సుమిత్ సాయి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారి సతీమణి అపర్ణ గారు కరీంనగర్లోని సాయిబాబా ఆలయ భక్త బృందంతో భజన కార్యక్రమాలు జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ టి.అనిల్ కుమార్ డీన్ అకాడమిక్ డాక్టర్ పి. కె.వైశాలి వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థు లు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా యొక్క కృపాకటాక్షములను కలిగియున్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ మరియు అన్నదాన కార్యక్రమం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటాలి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాయ నరసయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 10 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ సత్తా చాటాలి అని పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాయ నరసయ్య అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీఎస్పీ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాయ నరసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ రాయ నరసయ్య మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేసి పోటీ చేసి గెలుపొందాలని అన్నారు. వాటిని గ్రామాల్లో బలోపేతం చేసి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సమాజంలో జిల్లా ఉపాధ్యక్షుడు నార్ల గోపాల్ యాదవ్ జిల్లా కార్యదర్శి కొంపల్లి బాబు నక్క తిరుపతి పులిపాక పంద్యాలు గొట్టే రాజు మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ రామగుండం ఇన్చార్జి జింక ఉదయ్ పెద్దపల్లి నియోజకవర్గం మరియు బొంకూరి దుర్గయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 1.60 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**-ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**-నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నాం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 10 :** సుల్తానాబాద్ మండలం, సుద్దాల, రేగడి మద్దికుంట మరియు అల్లిపూర్ గ్రామాల్లో గురువారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి పట్టాలను అందజేసి నూతన ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమిపూజచేసి పనులు ప్రారంభించి అనంతరం ఆయా గ్రామాల్లో 1.60 కోట్ల అక్షరాల ఒక కోటి అరవై లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. 17 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు, ఇండ్లు, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజి పడకుండా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఇంతవరకు నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు.నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాను అన్నారు. ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటుంది అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నడు లేని విధంగా ఈ వేసంగి ఘనైనిమైన వరి పంట పండిందని రైతులకు 10 నుంచి 15 వేల రూపాయలు అదనపు లాభం వచ్చిందన్నారు. ఈ వేసవిలో సన్న ధాన్యం పండించిన రైతులకు 31కోట్లు ఆపైన రూపాయలు ఈ వారం రోజుల్లో ప్రభుత్వం బోనస్ వేస్తుంది అన్నారు. ప్రభుత్వం బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు అదనంగా వడ్లకు ధర పెంచింది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల అధ్యక్షులు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుకు అబ్బయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లూయిస్ మండే డాగురే వర్ధంతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 10 :** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం మండల కేంద్రంలో రామగుండం ఎన్టిపీసి ఎప్సిఐ అంతర్గాం ఫోటో–వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టి కర్త లూయిస్ మండే డాగురే 174వ, వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆర్షణపల్లి రాజు మాట్లాడుతూ కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె మండే డాగురె ఫోటో కెమెరా కనిపెట్టడం వల్ల మన మొక్క ఫోటో దిగి ఉంచితే అది ఎన్ని సంవత్సరాలైనా దానిని మన తీపి జ్ఞాపకం చెదిరి పోకుండా కళ్ళ ముందు చూసుకుంటూ ఉండటం జరుగుతుందని దీనికి మనం ప్రతి ఒక్కరం ఫోటోగ్రాఫర్ అయినందుకు ఆ కెమెరా పెట్టి ఫోటో తీసినందుకు గర్వపడాలని సృష్టికర్త ద్వారా ఈరోజు మన ఫోటోగ్రాఫర్స్ కుటుంబం పోషించుకోగలుగుతున్నామని అందుకే వారి వర్ధంతి సందర్భంగా డాగురే చిత్రపటానికి పూలమాల వేసి దీపం వెలిగించి, నివాళులు అర్పించడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షులు ఆర్శనపల్లి రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అర్శనపల్లి రాజు, జనరల్ సెక్రటరీ గుమ్ముల నవీన్ కుమార్, కోశాధికారి మెండె శివశంకర్, ఉపాధ్యక్షులు బుర్ర వినయ్ సాగర్, జాయింట్ సెక్రటరీ బదావత్ వేణు నాయక్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కావలి నరేష్, ఆర్గనైజర్స్ అబ్దుల్ మెరాజ్, మామిడి సాయి చరణ్,దెబ్బట రవి, సలహాదారు మోదుంపల్లి రామస్వామి, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కేడం శంకర్, గొల్లపల్లి రామలింగు, ఆరుముల్ల కనకపాల్,సామల శ్రీనివాస్,సుందిల్ల రాకేష్, పెద్దపల్లి నవీన్,కందుగుల కుమార్, తదితరులు పాల్గొన్నారు.